16న జాబ్ డ్రైవ్

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 12: ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో ఈనెల 16న ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లో డెవలప్‌మెంట్ మేనేజర్ పోస్టు కోసం జాబ్ డ్రైవ్ ని ర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జలగం అనిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉద్యోగానికి డిగ్రీ లేదా పీజీ పూర్తయిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి ఆదిలాబాద్ పట్టణంలో పోస్టింగ్ ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు రెజ్యూమ్, సర్టిఫికెట్ల జిరాక్స్ పత్రాలతో ఈనెల 16న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో హాజరు కావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు చైతన్య కృష్ణ 9885762227 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

ఇచ్చోడ సీఐగా భీమేశ్

సీఐ భీమేశ్

ఇచ్చోడ, ఫిబ్రవరి 12: ఇచ్చోడ సీఐగా భీమేశ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన చంద్రశేఖర్ ఆదిలాబాద్ సీసీఎస్ సీఐగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఇచ్చోడ సీఐకి ఎస్ఐ నరేశ్, కానిస్టేబుళ్లు సాధారణంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ప్రజలకు సహకరించాలని కోరారు. పోలీస్ సిబ్బంది ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎస్ఐ నరేశ్, రైటర్లు విజయ్‌కుమార్, దత్తాత్రి పాల్గొన్నారు.

జైనథ్ సీఐగా సాయినాథ్

సీఐ సాయినాథ్

జైనథ్, ఫిబ్రవరి 12: జైనథ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా డీ సాయినాథ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. జైనథ్‌లో పని చేసిన సీఐ కోల నరేశ్ కుమార్ బోథన్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆదిలాబాద్ సీసీఎస్ నుంచి బదిలీపై వచ్చిన సీఐ డీ సాయినాథ్‌ను పోలీస్ సిబ్బంది ఆహ్వానించి సన్మానించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

బోథ్, ఫిబ్రవరి 12: బోథ్ వారసంతలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానికుడు జక్కుల వెంకటేశ్ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, పంచాయతీ ఈవో అంజయ్యకు సోమవారం వినతి పత్రం అందజేశారు. వారసంతలో తాగునీరు, మూత్ర శాలలు ఏర్పాటు చేయాలని కోరారు. వారసంతలో పశువులు తిరగకుండా చూడాలన్నారు. బంజర్‌దొడ్డిలో వేసి పశువులకు సంబంధించి వసూలైన డబ్బుల వివరాలను అందించాలన్నారు. సాయినగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

నేడు జాతీయ సైన్స్ దినోత్సవం

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 12: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 13న జిల్లాస్థాయిలో పెయింటింగ్, కవితలు, పాటలు, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌వో రఘు రమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ కొలాం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. అడిషనల్ కలెక్టర్, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, డిప్యూటీ డైరెక్టర్ దిలీప్, డీఈవో ప్రణీత హాజరవుతున్నట్లు తెలిపారు.

సీడీని రిలీజ్ చేస్తున్న మంత్రి సీతక్క

ఆరాధ్యదైవానికి ఆదివాసుల పూజలు

నాగోబా చెంతకు పోటెత్తిన భక్తజనం

- కిటకిటలాడిన ఆలయం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- సందర్శించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు, కలెక్టర్, ఎస్పీ

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మంత్రి, ఎమ్మెల్యేకు జ్ఞాపిక బహూకరిస్తున్న మెస్రం వంశీయులు, స్టాల్స్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

నాగోబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నాగోబా ఆలయంలో బారులు తీరిన భక్తులు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 12: ఆరాధ్యదైవం కెస్లాపూర్ నాగోబాను దర్శించునేందుకు వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు. జిల్లాలోని నలుమూలలతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సోమవారం నాగోబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేలాదిమంది భక్తులు తరలిరావడంతో ఆలయంతోపాటు జాతరలోని పరిసరాలు కిక్కిరిశాయి. నాగోబా దర్శనం కోసం భక్తులు గంటల కొద్దీ బారులు తీరారు. దారిపొడవునా వెలిసిన దుకాణాలు, హోటళ్ల వద్ద వివిధ రకాల వస్తువులు, తినుబండారాలు కొనుగోలు చేస్తూ ప్రజలు సందడి చేశారు. రంగులరాట్నాలు, వెలిసిన హోటళ్లు, దుకాణాల్లో జనం రద్దీ కనిపించింది. గోవాడ్‌లో మెస్రం వంశీయుల మహిళల ఆధ్వర్యంలో సంప్రదాయ ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. 22 పొయ్యిలపై సామూహిక వంటలు చేసి జొన్న గట్కా లడ్డూలను కితల వారీగా పంచుకున్నారు.

నాగోబాను దర్శించుకున్న మంత్రి సీతక్క

నాగోబా జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌కు గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్, ఎంపీ సోయం బాపురావ్‌తోపాటు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో ఖుష్బు గుప్తా, మాజీ ఎంపీ జీ నగేశ్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి, జడ్పీటీసీ ఆర్క పుష్పలత నాగోబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మెస్రం వంశీయుల ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం నాగోబా ఫొటోలు బహూకరించారు. ఆలయ ఆవరణలోని గోవాడ్‌తోపాటు ప్రభుత్వ స్టాల్స్‌ను మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ సందర్శించారు. నాగోబా ఆలయంతోపాటు గోవాడ్ చరిత్రను మెస్రం వంశీయులను అడిగి తెలుసుకున్నారు. గోవాడ్‌లో బసచేస్తున్న కొత్తకోడళ్లతో కాసేపు ముచ్చటించారు. మెస్రం సంస్కృతీసంప్రదాయలు చాలా బాగున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెస్రం వంశీయులు, అధికారులు మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక నృత్యాలు

దర్బార్‌హాల్‌లో ఆదివాసీల నృత్యాలు, ఆయా ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు చేసిన వివిధ రకాల నృత్యాలు ఎంతో అలంరించాయి.

వైద్యాభివృద్ధికి కృషి చేస్తున్నాం

వైద్య సిబ్బందిలో మంత్రి సీతక్క

ఉట్నూర్, ఫిబ్రవరి 12: ఏజెన్సీలోని గిరిజనులు, పేదవారికి నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్రమంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్‌తో కలిసి టీహబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీ హబ్ ద్వారా ఈ దవాఖానలోనే సుమారు 100 రకాల పరీక్షలు ఇక్కడే నిర్వహించనున్నారన్నారు. ఇలాంటి పథకాలతో ఏజెన్సీ ప్రజలకు మెరుగైన సేవలు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఐటీడీఏ పీవో ఖుష్బు గుప్తా, ఎస్పీ గౌస్ ఆలం, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, ఎంపీటీసీ చారులత, సూపరింటెండెంట్ ఉపేందర్, వైద్యులు మహేందర్, సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 12: గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్ అన్నారు. మండలంలోని బీర్సాయిపేట్, కొత్తగూడ, నర్సాపూర్(బీ) గ్రామాల్లో సోమవారం సీసీ రోడ్లు, మురుగు నీటి కాల్వల పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి ప్రాధాన్యమిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కొత్తగూడ సర్పంచ్ ఆత్రం రాహుల్, పీఆర్ డీఈ రమేశ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఖయ్యూం, బ్లాక్ ప్రెసిడెంట్ ఎక్బాల్, నాయకులు చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పటేళ్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్తీగలు అమర్చితే కఠిన చర్యలు

ఎదులాపురం,ఫిబ్రవరి12: జిల్లాలో అటవీ జంతువులను వేటాడేందుకు, పంటకు రక్షణగా అక్రమంగా విద్యుత్తీగలు అమర్చినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గౌస్ ఆలం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే వ్యక్తులపై ఐపీసీ 304(2) ప్రకారం కేసులు నమోదు చేస్తామని, నేరం రుజువయి తే పదేండ్ల పాటు కఠిన కారాగార శిక్ష, యావజ్జీవ కారాగార శిక్ష పడే అవకాశం ఉన్నందన్నారు. నార్నూర్ మండలానికి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ప్రవీణ్ ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా పంట పొలాలకు రక్షణగా ఏర్పాటు చేసిన అక్రమ విద్యుత్ తీగలు తగలడంతో మృతిచెందాడు. కానిస్టేబుల్ ప్రవీణ్ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ప్రభుత్వ పరంగా వచ్చే ప్రతి ఒక్క లబ్ధిని సకాలంలో అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఇదివరకే మావల, గుడిహత్నూర్, బోథ్, తలమడుగు మండలాల్లో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం వల్ల నలుగురు అమాయకులు మరణించారని గుర్తుచేశారు. జిల్లాలో ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడే వారి యొక్క సమాచారం అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

జైనథ్, ఫిబ్రవరి 12: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మడావి వైశాలి (35) సోమవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు జైనథ్ ఎస్సై పురుషోత్తం తెలిపారు. వైశాలికి ఐదేళ్లుగా మానసిక స్థితి సరిగ్గా లేదు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది ఆదివారం రాత్రి తలుపులు వేసుకొని గడియ వేసుకుంది. దులానికి ఉరి వేసుకుంది. వంట గది నుంచి రాకపోవడంతో, కుటుంబ సభ్యులు తలుపులు పగలగొట్టగా అప్పటికే మృతి చెందింది. ఒక బాబు, ఒక పాపతో పాటు భర్త మడావి అశోక్ ఉన్నారు. సోదరుడు ఆత్రం ఆకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ దవాఖానకు తరలించినట్లు ఎస్ఐ పురుషోత్తం తెలిపారు.

సస్పెన్షన్ సరికాదు

నిరసన తెలుపుతున్న వైద్యులు

ఎదులాపురం,ఫిబ్రవరి12: కామారెడ్డి జిల్లా ప్రభుత్వ దవాఖానలో జరిగిన ఘటనలో వైద్యుడిని సస్పెండ్ చేయడం సరికాదని తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుమలత అన్నారు. టీటీజీడీఏ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం రిమ్స్ మెడికల్ కళాశాల ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుమలత మాట్లాడుతూ... ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరగలేదని, సస్పెన్షన్ ఎత్తి వేయకపోతే చలో డీఎం ఈ కార్యక్రమాన్ని చేపడుతామని హెచ్చరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఇద్రీస్ అక్బానీ, కోశాధికారి డాక్టర్ ఆవినాష్ రెడ్డి, వైద్యులు శ్యామ్‌ప్రసాద్, అశోక్, శ్రీనివాస్, విఠల్, వాణి, కళ్యాణ్ రెడ్డి, దీపక్ తదితరులున్నారు.

అధిక నిధులు కేటాయించాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 12: విద్యారంగానికి బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన కేటాయింపులను సవరించి అధిక నిధులు వెచ్చించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ. శ్రీకాంత్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవనంలో పీడీఎస్‌యూ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యకు 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే రాజు, పీడీఎస్‌యూ నాయకులు హరీశ్, మడావి గణేశ్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ, పీవోడబ్ల్యూ జిల్లా కన్వీనర్ కళావతి, ఉన్నారు.

ఎలాంటి తప్పల్లేకుండా ఇవ్వాలి

ఎదులాపురం,ఫిబ్రవరి12: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగుల వివరాలను ఎలాంటి తప్పుల్లేకుండా పూర్తి చేసి ఇవ్వాలని ఆర్డీవో స్రవంతి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వా రా అవగాహన కల్పించారు. అనంతరం ప్రజావాణిలో అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. డీఆర్వో రమేశ్ రాథోడ్, తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I,TATIPELLY GIREESH (OLD NAME) S/O RAJESHWAR TATIPELLY R/o H:No : 11-13/1,Old Post Office Road ,Asifabad, Is Here By Declare That, Hence Change My Name As 'TATIPALLI GIRISH' (New Name) Holding Passport No.L7404085 Dt.20-02-2014 To 19-02-2024 Issued At Hyderabad, Hence Declared.

CHANGE OF NAME

★I, PENTA SINDHOORI W/o. VAMSHI KRISHNA DARAVASTU R/o. 2-83/44/D1, INDIRA NAGAR, NIRMAL, TS. HENCE FORTH SHALL BE KNOWN AS DARAVASTU SINDHOORI.
NT-paramesh goud

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఘనంగా మార్కండేయ జయంతి

ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

బోథ్, ఫిబ్రవరి 12 : మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం మార్కండేయ మహర్షి జయంతిని నిర్వహించారు. ఆలయంలో మార్కండేయ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో సహపంక్తి భోజనాలు చేశారు. కా ర్యక్రమంలో పద్మశాలీ సంఘం బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

ధన్నూర్(బీ)లో..

ధన్నూర్(బీ)లోని పద్మశాలీ సంఘం భవనంలో మార్కండేయ జయంతి నిర్వహించారు. చిత్రపటానికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు ఆసాల సదాశివ్, గ్రామ కమిటీ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు గంగారాం, ఎర్రన్న, శంకర్, బుచ్చన్న, రాజేశ్వర్, నారాయణ, సాయికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 12: జాతీయ స్థాయి పోటీల్లో ఆదిలాబాద్ క్రీడాకారులు రాణించాలని డీసీసీబీ చైర్మన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్డి భోజారెడ్డి అన్నారు. 19వ ఇంటర్నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరగనుంది. ఇందులో పాల్గొనే క్రీడాకారులకు డీసీసీబీ బ్యాంక్ తరపున సోమవారం బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి దుస్తులను అందించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ ఆయా క్రీడారంగాల్లో జిల్లా క్రీడాకారులు రాణిస్తున్నారని తెలిపారు. అథ్లెటిక్స్‌లో మరింత రాణించేలా అసోసియేషన్, బ్యాంక్ తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణిస్తూ జిల్లాకు పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజేశ్, లిటిల్ స్టార్ ప్రిన్సిపాల్ కమలాకర్, కోచ్‌లు రాకేశ్, సౌమ్య, రాహుల్ ఉన్నారు.

పది విద్యార్థులకు పరీక్షలపై అవగాహన

బోథ్, ఫిబ్రవరి 12: మండలంలోని పట్నాపూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్యూపిల్స్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. విషయ నిపుణులు సదానందం, రమేశ్‌బాబు, ఆడెపు నరేశ్ పలు విషయాలపై వివరించారు. పరీక్షలు సమీపిస్తునందున ఒత్తిడికి గురి కావొద్దని సూచించారు. కార్యక్రమంలో పోటీ పరీక్షల నిపుణులు అల్లం సాయికృష్ణ, గొడిసెల రమణాగౌడ్, ఉపాధ్యాయులు మెస్రం రాము, న్యాయవాది పంద్రం శంకర్, వ్యవసాయ విస్తరణాధికారి కొట్టూరి శ్యాం, సొసైటీ సభ్యులు కార్తీక్, మాసం అనిల్, కుషాల్ రోహిత్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

ఇచ్చోడ, ఫిబ్రవరి 12: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కేశవ్ మహారాజ్ అన్నారు. మండలంలోని ఇస్లాంనగర్‌లోని సద్గురు పూలాజీ బాబా సిద్ధేశ్వర్ సంస్థాన్ ధ్యాన కేంద్రంలో 36వ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాజ్ మాట్లాడుతూ వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సద్గురు ధ్యాన్ కేంద్రం అధ్యక్షుడు భగవాన్, సభ్యులు రాందాస్, పాండు, సంజు, కొండిబా, భక్తులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి12: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్(ఏపీవో) కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు రజకాంత్ సమక్షంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా జీ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా శ్యాముల్, కార్యదర్శిగా జుగాది రావు, ట్రెజరీ సంగీత, జనరల్ సెక్రెటరీలుగా మేఘమాల, నరేందర్, విజయ, సుభాషిని, జాకిర్‌హుస్సేన్,స్టేట్ కమిటీ సభ్యునిగా వసంత్‌రావు పాల్గొన్నారు. కమిటీ సభ్యులను పలువురు అభినందించి, సత్కరించారు.

అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం సరికాదు

- ప్రొటోకాల్ లేకున్నా ఇదేం చోద్యం
- స్పీకర్, గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం
- ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న తిరుమల్‌గౌడ్

మాట్లాడుతున్న మండల కన్వీనర్ శివారెడ్డి

గుడిహత్నూర్, ఫిబ్రవరి 12: ప్రొటోకాల్ లేని వ్యక్తి అధికార కార్యక్రమాల్లో పాల్గొని పనులు ప్రారంభించడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జీ తిరుమల్‌గౌడ్ అన్నారు. గుడిహత్నూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలతో ఎన్నుకోబడిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను విస్మరించి, ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి ఆడె గజేందర్ అధికార కార్యక్రమాల్లో పాల్గొనడం సరికాదని విమర్శించారు. అధికార దుర్వినియోగం చేస్తూ, ఇష్టారీతిన వ్యవహరిస్తే సహించబోమని బీఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేకు తెలియకుండా అభివృద్ధి పనులు చేపడితే స్పీకర్, గవర్నర్ దృష్టికి తీసుకెళ్లి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కుమ్రం శంభు, పవార్ రవీందర్, బీఆర్ఎస్ మండల నాయకులు జాదవ్ భీంరావ్, ఎండీ గఫార్, ససానే సిద్ధార్థ్, తగరే ప్రకాశ్, కల్లెపెల్లి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండలో..

నేరడిగొండ, ఫిబ్రవరి 12 : ప్రొటోకాల్ లేని వ్యక్తి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆడె గజేంధర్ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని భూమిపూజ చేసి ప్రారంభిస్తున్నారని, ప్రొటోకాల్ లేని వ్యక్తి ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ఆయనకు ఏ విధమైన పదవీ బాధ్యతలు లేకుండా పనులు ప్రారంభించడం ఇదెక్కడి ప్రజాస్వామ్యమని మండిపడ్డారు. అదే విధంగా ఇటీవల నియోజకవర్గానికి ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.6 కోట్లు ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తికి రూ.7 కోట్లు ఏ విధంగా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, నాయకులు సద్దాం, సురేందర్, ప్రతాప్ సింగ్, పవన్, గులాబ్ సింగ్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండలో..

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 12: ప్రొటోకాల్ లేని వ్యక్తి, ఒక పార్టీకి చెందిన వ్యక్తి అధికారిక కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటారని బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ పెంటన్న అన్నారు. సిరికొండ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సోమవారం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఇచెందిన అడె గజేందర్ అధికారిక సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజలో ఏ విధంగా పాల్గొంటారని ప్రశ్నించారు. ప్రజాస్వామయ విలువలను కాంగ్రెస్ పార్టీ కాలరాస్తోందంటూ విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూర్యకాంత్, ఎక్బాల్, రాజన్న, లతీఫ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

పెన్‌గంగ తీరంలో ఎన్డీఆర్ఎఫ్ టీం

జైనథ్, ఫిబ్రవరి 12: మండలంలోని కామాయి, పెండల్‌వాడ, సాంగ్వి పెన్‌గంగ వరద ముంపు గ్రామాల్లో సోమవారం ఎన్డీఆర్ఎఫ్ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా పెన్‌గంగతో ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. వరదలకు తట్టుకొని బయట పడే విధానం,వ్యక్తులను రక్షించే విధానంపై సలహాలు సూచనలు అందజేశారు. జిల్లా క్రీడల అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్యాం సుందర్, ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులను అభినందించారు. ఎంపీడీవో వీ గజానన్‌రావ్, అగ్నిమాపక, రెవెన్యూ శాఖాధికారులు, సాంగ్వి సర్పంచ్ టీ విఠల్ రెడ్డి, ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో తీర్మానం ప్రజల విజయం

ఎదులాపురం,ఫిబ్రవరి12: కృష్ణా జలాల బాధ్యతను కేంద్రం